# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 31-03-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. పీ4 భావితరాల భవిష్యత్తు కోసం రూపొందించిన కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.
2. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు పీ4 విధానం ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అన్నారు.
3. తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు.
4. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలకు ప్రతీకగా నిలిచే రంజాన్...ఈద్- ఉల్-ఫితర్ పండుగను ముస్లిం సోదరులు ఈరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
5. బెట్టింగ్ యాప్స్‌లను ప్రోత్సాహిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదేశించారు.

==========================

రాష్ట్రాభివృద్ధి చేస్తూనే ప్రతీ పేదకుటుంబాన్ని పైకి తీసుకొచ్చి తీరుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా నిన్న ప్రారంభించారు. అమరావతి సచివాలయ సమీపంలో... ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో.. ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ తో కలిసి జీరో పావర్టీ పి-4 లోగోతోపాటు ప్రత్యేక పోర్టల్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

..వాయిస్.. 33 సెకన్లు

రాష్ట్రాభివృద్ధి చేస్తూనే ప్రతీ పేదకుటుంబాన్ని పైకి తీసుకొచ్చి తీరుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా నిన్న ప్రారంభించారు. అమరావతి సచివాలయ సమీపంలో... ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో.. ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ తో కలిసి జీరో పావర్టీ పి-4 లోగోతోపాటు ప్రత్యేక పోర్టల్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ప్రపంచం మొత్తం అధ్యయనం చేసి పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

..వాయిస్.. 33 సెకన్లు

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు పీ4విధానం ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో ఉన్న పేదవర్గాల్ని పైకి తేవాలని ప్రభుత్వమే పూనుకోవడం గొప్ప విషయమన్నారు. సహకరించేందుకు ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎదుగుతున్న క్రమంలో కష్టపడి నేర్చుకున్నవారే అద్భుతాలు చేస్తారని ఆయన తెలుపుతూ..

...వాయిస్.. 40 సెకన్లు

---------------------------

ముస్లింలు అత్యంత పవిత్రంగా పాటించిన రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం రాత్రి ఆకాశంలో నెలవంక కనిపించడంతో ముగిశాయి. చాంద్ ముబారక్.. అంటూ ముస్లిం సోదరులు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

---------------------------

ప్రపంచ శాంతిని, ప్రజల శ్రేయస్సును కాంక్షించే పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లింలందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ దన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుతో సహా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

---------------------------

తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి నిన్న సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన తెలియజేస్తూ...

..వాయిస్: 23 సెకన్లు

---------------------------

తెలంగాణ రాష్ట్రం భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు నిన్న అంకురార్పణ జరిగింది. వచ్చే నెల 12 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. వచ్చే నెల 5న సీతారాముల ఎదుర్కోలు మహోత్సవం జరగనుంది. 6న శ్రీరామనవమి రోజు ఉదయం పదిన్నర నుంచి పన్నెండున్నర గంటల వరకు సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. వచ్చే నెల 7న మహా పట్టాభిషేకం వేడుక జరగనుంది. కళ్యాణం జరిగే మిథిలా ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

---------------------------

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో వచ్చే నెల 11న నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆహ్వానించారు. నిన్న ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన కలిశారు. ఉత్సవాల ఏర్పాట్లు, అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అనంతరం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక, శ్రీవారి ప్రసాదాలు, విశ్వావసు నామ సంవత్సర పంచాంగం అందించారు.

---------------------------

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో వచ్చే నెల 11న నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆహ్వానించారు. నిన్న ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన కలిశారు. ఉత్సవాల ఏర్పాట్లు, అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అనంతరం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక, స్వామివారి ప్రసాదాలు, విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం అందచేశారు.

---------------------------

బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సాహిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదేశించారు తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో నిన్న ఆయన పర్యటించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను మంత్రి ప్రారంభించారు. జిల్లాలో శాంతి భద్రతలకు పాటుపడుతున్న పోలీస్ యంత్రాగానికి ప్రజలు మద్దతుగా నిలవాలని మంత్రి కోరుతూ....

..వాయిస్: 35 సెకన్లు

---------------------------

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్–టిజీపిఎస్‌సీ గ్రూప్–1 పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను నిన్న విడుదల చేసింది. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కమిషన్ వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో గ్రూప్ –1 పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 10న గ్రూప్ –1 ప్రొవిజినల్ మార్కులు విడుదల చేసింది.

---------------------------

ఈరోజుతో ముగుస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారుల ఈకేవైసీ గడువును వచ్చే నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెలాఖరు లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. రేషన్ కార్డు లబ్ధిదారుల్లో ఐదేళ్లు నిండిన చిన్నారుల నుంచి ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవల్సి ఉంటుంది.

---------------------------

ఐపీఎల్ 2025లో భాగంగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఘన విజయం సాధించింది. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌటైంది. 164

పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ సునాయసంగా ఛేదించింది...

కాగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య అసోం రాష్ట్రం గౌవహటిలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు... చెన్నైపై 6 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసింది. 182 పరుగుల లక్ష్య ఛేదనతో బ్యాటింగ్ బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 176 పరుగులు చేసింది.

======================